క్లుప్తంగా

హోరాహోరీగా ప్రచారం



సొసైటీ సభ్యులను కలిసి యునైటెడ్ ఫ్రంట్‌ను గెలిపించాలని కోరుతున్న అభ్యర్థులు

సింధియా: హిందూస్థాన్ షిప్‌యార్డ్ వర్కర్స్ కో ఆపరేటివ్ థ్రిఫ్ట్-క్రెడిట్ సొసైటీ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. యునైటెడ్ ఫ్రంట్ సభ్యులు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ నెల 10వ తేదీన ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడిస్తారు. ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి షిప్‌యార్డ్ వర్కర్స్ కో ఆపరేటివ్ థ్రిఫ్ట్ -క్రెడిట్ సొసైటీ ఎన్నికలు జరుగుతాయి. తాజాగా నిర్వహిస్తున్న ఎన్నికల్లో మొత్తం 294 మంది సొసైటీ సభ్యులు ఉన్నారు. సొసైటీని 9 జోన్లుగా విభజించారు. ప్రతి జోన్‌లో సొసైటీలో ఉన్న 294 మంది ఎన్నికలో పాల్గొంటారు. జోన్ లో పోటీ చేసే అభ్యర్థి తప్పనిసరిగా సంబంధి త జోన్‌లో సభ్యుడై ఉండాలని అధికారులు సూచించారు. యునైటెడ్ ఫ్రంట్ అభ్యర్థులే సొసైటీని అభివృద్ధి చేస్తున్నారని.. మళ్లీ తమకే అవకాశం ఇవ్వాలని గుర్తింపు యూనియన్ ప్రధానకార్యదర్శి చంటిబాబు, అధ్యక్షుడు రమణమూర్తి కోరారు.

కలియుగ వెంకన్నకు పూజలు



వేంకటేశ్వరుడిని దర్శించుకుంటున్న భక్తులు

కంచరపాలెం: తిక్కవానిపాలెంలోని కలియుగ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం ప్రధాన అర్చకులు విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఉక్కు ఉద్యమం భావి తరాలకు స్ఫూర్తి



877వ రోజు దీక్షశిబిరంలో మాట్లాడుతున్న పోరాట కమిటీ నాయకుడు

కూర్మన్నపాలెం: స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం చేస్తున్న ఉద్యమం భవిష్యత్తు తరానికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 877వ రోజు శనివారం ఆర్‌ఎంహెచ్‌పీ విభాగ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ రైతులు సాగించిన పోరాట ఫలితంగా మోదీ ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకుందని, స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు అటువంటి పోరాటాలు చేయక తప్పదన్నారు. ఉక్కు నిర్వాసితులు చేసిన ప్రాణత్యాగాలను మోదీ ప్రభుత్వం గుర్తు చేసుకోవాలన్నారు. స్టీల్‌ప్లాంట్‌కు సొంత గనులు కేటాయిస్తే ఉత్పత్తిలో పరుగులు పెడుతూ దేశంలో నెంబర్ వన్ పరిశ్రమగా ఎదుగుతుందని, కేంద్రప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

పలు రైళ్లు రీషెడ్యూల్

తాటిచెట్లపాలెం: ఆయా స్టేషన్లలో శనివారం పలు రైళ్లు ఆలస్యంగా బయల్దేరినట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. హౌరా-సికింద్రాబాద్ (12703) ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, హౌరా-తిరుపతి (20889) హమ్‌సఫర్ ఎక్స్‌ప్రెస్, హౌరా-ఎర్నాకుళం (22877) అంత్యోదయ ఎక్స్‌ప్రెస్, షాలిమార్-చెన్నై సెంట్రల్ (12841) కోరమండల్ ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్ -షాలిమార్ (12842) కోరమండల్ ఎక్స్‌ప్రెస్, విశాఖపట్నం- లోకమాన్యతిలక్ టెర్మినస్ (18519) ఎల్టీటీ ఎక్స్‌ప్రెస్, చెన్నై సెంట్రల్ -హౌరా (12840) మెయిల్ ఎక్స్‌ప్రెస్, హౌరా-చెన్నై సెంట్రల్ (12839)మెయిల్ ఎక్స్‌ప్రెస్ ఆలస్యంగా బయలుదేరాయి.

మహానేతా..మనసాస్మరామి

దివంగత మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం పశ్చిమ నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఆత్మీయ నివాళులర్పించారు. రక్తదాన శిబిరాలు, చీరలు, పండ్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాలు చేపట్టారు.

- వాడవాడలా వైఎస్సార్ జయంతి వేడుకలు
- పేదలకు చీరలు, రొట్టెల పంపిణీ



వుడాలేఅవుట్‌లోని పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆనంద్‌కుమార్



కొత్తపాలెంలో పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న ఆనంద్‌కుమార్



90వ వార్డులో వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రసాదరెడ్డి తదితరులు

గోపాలపట్నం: మర్రిపాలెం వుడాలేఅవుట్‌లోని పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో ఎన్నికల పరిశీలకుడు, మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఏ రెహమాన్ వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్టిరించి ఆనంద్ కుమార్‌కు తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర రెడ్డి పేదల పక్షపాతి అని కొనియాడారు. ఆయన విద్య, ఆరోగ్యంపై ప్రత్యేకంగా దృష్టిసారించి ఫీజురీయంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఇప్పుడు ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాటికి మరిన్ని పథకాలు జోడించి పేదలకు మేలు చేస్తున్నారన్నారు. విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకు వచ్చి పేదలకు కార్పొరేట్ విద్య చేరువచేస్తున్నారని కొనియాడారు. ఇలాంటి నాయకుడిని మళ్లీ మనం ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కర రావు, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

- జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో పద్మనాభనగర్‌లో వైఎస్సార్ విగ్రహానికి సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. పేదలకు రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 92 వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ గేదెల మురళీకృష్ణ సాలాపు మారయ్య, కంప సత్తిబాబు గొంతిన నాగరాజు, గండ్రెడ్డి పెదబాబు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 89వ వార్డు కొత్తపాలెం జంక్షన్‌లో వార్డు నాయకులు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ, ఆళ్ల పైడిరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పశ్చిమ సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ వైఎస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మళ్ల శ్రీనివాసరావు, బెహరా భాస్కరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.
- జీవీఎంసీ 52వ వార్డు ఎన్‌ఏడీ జంక్షన్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బీఎస్ కృష్ణ, జియ్యాని యూత్ నాయకులు జియ్యాని మారుతి, జియ్యాని విజయ్ పూల మాలలు వేసి నివాళులర్పించారు.
- జీవీఎంసీ 90వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో వార్డు వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు చుక్క ప్రసాద రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. యల్లపు వెంకటేశ్వరరావు, శంషద్ బేగం, దొడ్డి సతీష్ పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో...

మల్కాపురం: ఆరోగ్య శ్రీ ద్వారా వేలాది మంది నిరుపేదల ప్రాణాలు నిలిపి వారి గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి చెరగని ముద్ర వేసుకున్నారని వైఎస్సార్ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ కొనియాడారు. 60వ ఇందిరాకాలనీ-2లో నిర్వహించిన కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న ఆనంద్‌కుమార్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. కార్యక్రమంలో పలు వార్డుల కార్పొరేటర్లు బల్లా లక్ష్మణరావు,గుండపు నాగేశ్వరరావు,నాయకులు జీఎల్‌వీ నరేష్,అంగ రాంప్రసాద్,మళ్ల ధనలత,ట్రేడ్ యూనియన్ నాయకుడు పుర్రె సురేష్‌యాదవ్ పాల్గొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో 61,62,63వ వార్డుల కార్పొరేటర్లు కొణతాల సుధ,బల్లా లక్ష్మణరావు,గుండపు నాగేశ్వరరావు తదితర నాయకులతో కలిసి ఆడారి ఆనంద్‌కుమార్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు.

- హెచ్‌పీసీఎల్ వద్ద ట్రేడ్ యూనియన్ నాయకుడు బద్రీనాథ్ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. 30 మంది రక్తదానం చేశారు.కార్యక్రమంలో ట్రేడ్ యూనియన్ నాయకులు త్రినాథ్‌యాదవ్,డొక్కాడ సన్యాసిరావు,గౌరీశ్వరరావు,కర్రి నాగేష్ పాల్గొన్నారు.
- 58వ వార్డు పిలకవానిపాలెం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్ చుక్క వరలక్ష్మి, నాయకులు సత్యనారాయణరెడ్డి,కాకి వరలక్ష్మి,శ్రీరామ్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు.
- 61వ వార్డు మల్కాపురం బూసి అప్పలరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ కొణతాల సుధ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. వైఎస్సార్ బొమ్మ బాగా వేసిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు.అలాగే పలువురు చిన్నారులకు పుస్తకాల పంపిణీ చేశారు.కార్యక్రమంలో నాయకులు బూస వెంకటలక్ష్మి, భోగవల్లి నాగభూషణం,చట్టి నూకరాజు పాల్గొన్నారు.



57వ వార్డులో కేక్ కట్ చేస్తున్న కార్పొరేటర్ ముర్రు వాణి

సింధియా: జీవీఎంసీ 62వ వార్డు గుడివాడ అప్పన్న కాలనీలో మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం క్యాకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. పేదప్రజలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. అదే విధంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన ముగ్గురు వ్యక్తులకు ఇచ్చిన హామీ ప్రకారం ఆడారి ఆనంద్‌కుమార్ తన సొంత నిధులతో పింఛన్ కింద ఒక్కొక్కరికి 2500 చొప్పున మంజూరు చేశారు. ఆ నగదు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో సచివాలయ క్లస్టర్ల కన్వీనర్ భోగవిల్లి నాగభూషణం, వార్డు అధ్యక్షులు బీశెట్టి గణేష్, ఎంఎల్ నాయుడు, చింతా ప్రభాకర్, మాధవి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- జీవీఎంసీ 40వ వార్డు ఏకేసీకాలనీలో వైఎస్సార్ విగ్రహానికి వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎన్‌ఏడీ జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బీఎస్ కృష్ణ జియ్యాని, మారుతి



పేదలకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు



వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న 62వ వార్డు నాయకులు

కంచరపాలెం: జీవీఎంసీ 57వ వార్డు ఊర్వశికూడలిలోని తుమ్మడపాలెం కమ్యూనిటీహాల్‌లో వార్డు కార్పొరేటర్ ముర్రువాణి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్ శ్యామ్‌కుమార్‌రెడ్డితో కలిసి కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు.



60వ వార్డులో కేక్ కట్ చేస్తున్న పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్



వార్డు కార్పొరేటర్లతో కలిసి వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఆనంద్‌కుమార్



రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బద్రీనాథ్



58వ వార్డులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మల్కాపురం వద్ద చిన్నారులకు సర్టిఫికెట్లు ఇస్తున్న కార్పొరేటర్ కొణతాల సుధ

అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మల్కాపురం: అపరిచితుల పట్ల బాలలు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక పాఠశాల వద్ద శనివారం అపరిచితుల పట్ల అప్రమత్తంపై బాలలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పాఠశాలల నుంచి వస్తున్న చిన్నారులకు అపరిచితులు లిఫ్ట్ ఇస్తామని, తినుబండారాలు ఇవ్వడం, తల్లిదండ్రులు తమను తన తీసుకురమన్నారని అపరిచితులు మాయమాటలు చెబుతారన్నారు. తెలియని వారు ఏమి ఇచ్చినా తీసుకోవద్దని వివరించారు. అలాంటి వారి మాటలు నమ్మి వారి వెంట వెళితే జీవితం దుర్భరం అవుతుందన్నారు.పాఠశాలలకు తల్లిదండ్రులతో లేదా అన్న,అక్కడ,చెల్లి,తమ్ముడు వంటి వారి సాయంతో వెళ్లాలన్నారు. తల్లిదండులు ఇద్దరూ ఉద్యోగస్తులు కావడంతో తమ పిల్లలను ఒంటరిగా వదిలివేస్తున్నారని,అటువంటి వారిని అపరిచితులు టార్గెట్ చేస్తారన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారి భాగ్యలక్ష్మి తదితరులు

వైఎస్సార్‌సీపీలో పలువురి చేరిక

మల్కాపురం: జీవీఎంసీ 58వ వార్డు శ్రీహరిపురం ప్రాంతానికి చెందిన పలువురు యువకులు శనివారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వంగ శ్రీను,మాతరాజు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయం వద్ద శనివారం జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని సుమారు 50 మంది యువతకు ఆయన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ టీడీపీ మోస పూరిత హామీలు, నిలకడ లేని జనసేన పార్టీ మాటలను యువత నమ్మే స్థితిలో లేదన్నారు. పేద ప్రజలకు న్యాయం,రాష్ట్రాభివృద్ధి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యం అని తెలుసుకున్న యువత తమ పార్టీలో చేరుతున్నారని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నియోజక వర్గ పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ.రెహమాన్, కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు,ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, నాయకులు అంగ రాంప్రసాద్,పూండి మల్లేశ్వరరావు,మళ్ల ధనలత,పుర్రె సురేష్‌యాదవ్,చుక్క వరలక్ష్మి,శరగడం పత్నిరావు పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారికి కండువా వేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

వినియోగదారులతో మర్యాదగా మెలగండి

- ఏడీఎం యాసిన్

గోపాలపట్నం: వినియోగదారులతో రైతులు మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారి షేక్ యాసిన్ సూచించారు. మర్రిపాలెం రైతు బజారులో శనివారం రైతులతో సమావేశం నిర్వహించారు. ఉదయం 10 గంటల్లోపు అధిక మొత్తంలో వ్యాపారులు, హోటల్ వ్యాపారులకు విక్రయించరాదన్నారు. అలా అమ్మితే కఠినంగా వ్యవహరిస్తామని, వారి గుర్తింపు కార్డును రద్దు చేస్తామని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరూ ఎలక్ట్రానిక్ కాటా మాత్రమే వాడాలని తెలిపారు. రైతు బజారును పరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు. స్టాళ్ల వద్ద డస్ట్ బిన్లు వాడాలని సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన కాయగూరలు . బోర్డుపై ఉన్న ధరలకే కూరగాయలు విక్రయించాలన్నారు. ప్రభుత్వ సబ్సిడీ టమాటాతో పాటు హోల్‌సేల్ నుంచి తెచ్చి టమాటా కూడా అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో రైతు బజారు ఈవో వరహాలు, సహాయకుడు కె ప్రతాప్, రైతులు, డ్వాక్రాసంఘాల మహిళలు పాల్గొన్నారు.



మర్రిపాలెం బజారులో రైతులతో మాట్లాడుతున్న ఏడీఎం యాసిన్

సనాతన ధర్మాన్ని పాటించండి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న స్వామీజీ

ఉక్కునగరం: సనాతన హిందూ ధర్మాన్ని పాటించాలని చిన్మయ మిషన్ స్వామీజీ రఘువీరానంద సరస్వతి అన్నారు. బీజేపీ సంపర్క్ సే సమర్థన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకులు శనివారం స్వామిజీని కలిసి ఆయన ఆశీర్వాదం తీసుకున్నారు. ఆయన అనుగ్రహ భాషణం విన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనపై రూపొందించిన పుస్తకాలు, కరపత్రాలను స్వామిజీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో గాజువాక బీజేపీ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు, మండల అధ్యక్షుడు నాగేశ్వరరావు, జి. శంకరరావు, జగ్గారావు, విశాల్ తదితరులు పాల్గొన్నారు.

మీతో.. మీ ఆనంద్

- ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే కొత్త యాప్
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆనంద్‌కుమార్ వెల్లడి

గోపాలపట్నం: ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి.. ప్రజలకు మరింత చేరువయ్యేందుకు మీతో.. ఆనంద్ యాప్ రూపొందించామని వైఎస్సార్ సీపీ పశ్చిమ సమన్వయ కర్త ఆడారి ఆనంద్‌కుమార్ చెప్పారు. జీవీఎంసీ 92వ వార్డు శ్రీనుబాబు నగర్‌లో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పలు ఇళ్లకు వెళ్లి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించేందుకు మీతో ఆనంద్ అనే యాప్ తయారు చేశామని వివరించారు. రేషన్ కార్డు, ఉద్యోగ అవకాశాలు, ధ్రువపత్రాలు వంటి అంశాలు యాప్ ద్వారా తెలియ జేయవచ్చని పేర్కొన్నారు. మీ సమస్యలు చూసి అధికారులతో సంప్రదించి తగిన విధంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. యాప్ పని చేసే విధానాన్ని వివరించారు. నియోజక వర్గం ప్రజల యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, క్లస్టర్ ఇచార్జి గేదెల మురళీకృష్ణ, గోపి, ఊటపల్లి గోవిందు, సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.



శ్రీనుబాబు నగర్‌లో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల బ్రోచర్ అందిస్తున్న ఆనంద్‌కుమార్

సవాళ్లను అధిగమించి ముందుకు..

- ఎన్టీపీసీ ప్రాజెక్ట్ హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా
- ఘనంగా ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవం

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ అన్ని అడ్డంకులు, సవాళ్లను అధిగమించి అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందని సంస్థ ప్రాజెక్టు హెడ్ సంజయ్ కుమార్ సిన్హా అన్నారు. సింహాద్రి ఎన్టీపీసీ పరిపాలన భవనంలో శనివారం నిర్వహించిన సింహాద్రి ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన కేక్ కట్ చేసి ఎన్టీపీసీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిన్హా సంస్థ పురోభివృద్ధిలో ఉత్తమ పనితీరును ప్రదర్శించిన సంస్థ ఉద్యోగులు, కార్మిక వర్గాలను ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా 2022-23లో సింహాద్రి ఎన్టీపీసీ ఎంవోయూ లక్ష్యాలను సాధించినందుకు ప్రశంసించారు. 2023-24లో నిర్దేశించిన మైలురాయిని చేరుకునేందుకు ఉద్యోగులు నూతనోత్సాహంతో కష్టించి పని చేయాలని కోరారు. ఆవిర్భావ వేడుకల్లో భాగంగా స్వచ్ఛత పక్వాడా, అంతర్జాతీయ యోగా దినోత్సవ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ల్యాబ్, వీధి దీపాలు ప్రారంభం

ఈ సందర్భంగా తానాం ఎంజేపీఏపీబీసీ పాఠశాలలో సంస్థ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ ల్యాబ్, వాడచీపురుపల్లి శివారు పోలిరెడ్డిపాలెం, రావాడలో సీఎస్సార్ నిధులు రూ.13.61 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన 44 ఎల్‌ఈడీ సోలార్ దీపాలను సిన్హా ప్రారంభించారు. విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అందించడానికి సంస్థ కృషి చేస్తుందని ఆయన చెప్పారు. సింహాద్రి ఎన్టీపీసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎన్‌హెచ్‌ఎఐ బృందం తరఫున విజయవాడ ప్రాంతీయ అధికారి ఆర్.కె. సింగ్ సింహాద్రి ప్రాజెక్టు హెడ్ సిన్హాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సింగ్ మాట్లాడుతూ జాతీయ రహదారి ప్రాజెక్టులకు నిరంతరం ఎన్టీపీసీ బూడిదను సరఫరా చేసి సకాలంలో అనేక రహదారులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. విశాఖపట్నం , విజయనగరం, అనకాపల్లి, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో అమలు జరుగుతున్న ఎన్‌హెచ్‌ఎఐ రహదారి ప్రాజెక్టులకు సింహాద్రి ఎన్టీపీసీ 130 లక్షల మెట్రిక్‌టన్నుల కంటే ఎక్కువ బూడిద సరఫరా చేసిందని సింగ్ చెప్పారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వేడుకల్లో వీపీజీ చీఫ్ జనరల్ మేనేజర్ బి.రామారావు, సీపీజీ-3 చీఫ్ జనరల్ మేనేజర్ ఎస్. గోవిందరాజన్, ఆపరేషన్ జీఎం డీపీ పాత్ర, దీపికా లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అంజూసిన్హా, హెచ్‌వో హెచ్ ఆర్ రుమాడిశర్మ, సీఐఎస్‌ఎఫ్ డీసీ వి.కె.ప్రభాకర్, పలువురు ఉన్నతాధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



ఎన్టీపీసీ ఆవిర్భావ వేడుకల్లో భాగంగా కేక్‌కట్ చేస్తున్న ప్రాజెక్టు హెడ్ సంజయ్‌కుమార్ సిన్హా

గోపాలపట్నం, చంద్రనగర్ ప్రాంతవాసులకు శుభవార్త

లిమిటెడ్ హైట్ సబ్ వే ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

తాటిచెట్లపాలెం: గోపాలపట్నం, చంద్రనగర్, సింహాచలం ప్రాంత ప్రజలకు వాల్తేర్ డివిజన్ శుభవార్త తెలిపింది. డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి అనితర కృషితో ఈ ప్రాంతంలో త్వరలోనే లిమిటెడ్ హైట్ సబ్‌వే ఏర్పాటుకానుంది. దీని ద్వారా సింహాచలం రైల్వేస్టేషన్‌కు అటు, ఇటు గ్రామాల ప్రజల కష్టాలు త్వరలోనే తీరనున్నాయి. ఈ ప్రాంతంలో గల లెవెల్ క్రాసింగ్ ఎప్పుడు మూసి ఉండడం, లేదా క్రాసింగ్స్ కింద నుంచి ట్రాక్స్ మీదుగా నిత్యం ప్రజలు రాకపోకలు సాగించడం జరుగుతుంది. దీనివల్ల అనేకసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ విషయమై ఇప్పటికే స్థానికులు, ప్రజాప్రతినిధులు డీఆర్‌ఎంకు వినతులు సమర్పించారు. ప్రస్తుత డీఆర్‌ఎం అనూప్‌కుమార్ సత్పతి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఈ ప్రాజెక్టుకు వెంటనే మంజూరు చేయించారు. ఈస్టుకోస్టురైల్వే ప్రధాన కార్యాలయం నుంచి అధికారికంగా ఈ ప్రాజెక్టుకు గ్రీన్‌సిగ్నల్ వచ్చింది. ఈ వివరాలను ఆయన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సింహాచలం రైల్వే స్టేషన్ వద్ద గల ఎస్‌పీ-1,ఎస్‌ఎస్1 లెవెల్ క్రాసింగ్స్ వద్ద ఈ లిమిటెడ్ హైట్ సబ్‌వే రానుంది. కట్ అండ్ కర్వ్ పద్ధతిలో బాక్స్ కేస్టింగ్స్‌తో ఈ సబ్‌వేను ఏర్పాటుచేయనున్నారు. దీనికి సంబంధించిన బాక్స్‌ల తయారీ ఇప్పటికే ప్రారంభమైందని డీఆర్‌ఎం తెలిపారు. ఈ సబ్‌వే నవంబరు నాటికి పూర్తి కావచ్చని పేర్కొన్నారు.